తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
ఆదివారం
01 ఫిబ్రవరి 2026
పేజీలు : 10

## స్క్రూటీని సులువైంది..
# ఆశ మొదలైంది..!



పెబ్బేరు జనవరి 31 (జనం సాక్షి) పెబ్బేరు పురపాలక పరిధిలో శనివారం మున్సిపల్ కార్యాలయంలో స్క్రూట్‌ని నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 12 వార్డులకు గాను 104 నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. శనివారం స్క్రూట్‌ని నిర్వహించగా సుమారు 102 నామినేషన్ పత్రాలు క్లియరెన్స్ లభించింది. నేటి నుంచి విత్డ్రాళ్ళు కొనసాగుతుండడంతో అసలు పర్వం మొదలుకానుంది. రెండు రోజులపాటు విత్డ్రాళ్ళు ఉండడంతో అసలు రంగంలో ఎవరుంటారు అన్నది అయోమయాన్ని సూచిస్తుంది. ప్రధాన పార్టీలు చేర్చుకొంటే అసలు రంగంలో ఎవరన్నది తెలనుంది. స్క్రూటినీ, సులువైంది ఆశ మొదలైంది అన్నట్లుగా అభ్యర్థులు ఇప్పటికే ప్రచారాన్ని హడావిడి చేస్తున్నారు. ఈనెల మూడో తేదీన పార్టీ గుర్తుల కేటాయింపు జరగనున్నడంతో అసలు రంగం మొదలు కానుంది. ఇప్పటికే ప్రచార రథాలును అభ్యర్థులు సిద్ధం చేసుకుని ఉన్నట్లు తెలుస్తుంది.

## సర్పంచ్ చెప్తేనే...
# అంగన్‌వాడిలో గుడ్లు...



మహమ్మదాబాద్ జనవరి 31 జనం సాక్షి :
అంగన్ వాడీ కేంద్రాలలో పిల్లలకు బాలింతలకు. గర్భిణీలకు ఇచ్చే పౌష్టికాహారం(ఫుడ్)సరి అయిన టైం కు అందడం లేదంటూ టీచర్లపై గొడవకు దిగిన గ్రామస్తులు.వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చిన్నాయపల్లి గ్రామంలో రెండు గ్రామాల అంగన్వాడి సెంటర్లను కలిపి ఉమ్మడిగా( క్లబ్)ఒక అంగన్ వాడీ సెంటర్ నిర్వహిస్తున్న టీచర్లు.శనివారం నాడు పాఠశాలో ఇచ్చే గుడ్లు.(టి హెచ్ ఆర్)విద్యార్థులకు ఇవ్వకుండా ఎందుకు పంపిస్తున్నారు అంటూ టీచర్ నిలదీసిన గ్రామస్తురాలు. సోమవారం నాడు సర్పంచ్ మీటింగ్ ఏర్పాటు చేస్తాడు ఆ మీటింగ్లో మీకు గుడ్లు ఇస్తాం అంతవరకు ఇవ్వము వెళ్లిపోండి అంటున్న టీచర్లు. ఇదెక్కడి మాయ విద్యార్థులకు వచ్చే గుడ్లు ఇవ్వమంటే సర్పంచ్ పేరు చెప్పి గుడ్లు ఇవ్వడం లేరు. మాకు గుడ్లు ఇవ్వాలి అంటూ భీష్మంచి కూర్చున్నారు. వాస్తవానికి అంగన్వాడీ సెంటర్లో వచ్చే ఫుడ్డు విద్యార్థులకు ఇవ్వవలసిందే. గ్రామ సర్పంచులు కానీ ఇంకెవరైనా అధికారులు కానీ ఏదైనా మీటింగ్ నిర్వహించినప్పుడు అంగన్వాడి ఫుడ్ ఇస్తున్నారా లేదా అని బెన్ఫిషర్ ని అడుగుతారు కానీ ఫుడ్డ్ ఆపండి నేను ఇచ్చేంతవరకు అని ఎవరు అంగన్వాడి టీచర్లకు ఆజ్ఞలు జారీ చేయరు.విచిత్రం ఏమిటంటే కానీ ఈ సెంటర్లో అంగన్వాడి టీచర్లు సర్పంచ్ మీటింగ్ అయ్యేంతవరకు గుడ్లు ఎవరికి ఇయ్యము అంటూ చాలామందిని పంపివేశారు. సూపర్వైజర్లు అంగన్వాడి సెంటర్లను తనిఖీ నిర్వహించడం లేదన్నట్లు తెలుస్తుంది.చాలా గ్రామాలలోని అంగన్వాడీ టీచర్లు జెండా కార్యక్రమం రోజు కానీ పాఠశాలకు వచ్చిన రోజు కూడా యూనిఫాంలో లేకుంటారని గ్రామస్తులు తెలుపుతున్నారు.లక్షల రూపాయలు ఖర్చు చేసి అంగన్వాడీ టీచర్లకు యూనిఫామ్ ఇస్తే యూనిఫామ్ లేకుండా అంగన్వాడీ టీచర్లు పాఠశాలకు వస్తున్నారు అని గ్రామస్తులు తెలుపుతున్నారు.

## మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి వాయిదా

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 31 (జనం సాక్షి): మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఎన్నికలు పూర్తయ్యే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కార్యాలయంతో పాటు, ఎన్నికలు జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో తాత్కాలికంగా వాయిదా చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంతో పాటు ఎన్నికల జరుగు మున్సిపాలిటీ ఏరియాలలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు.

## వార్డులోచోట... ప్రచారం మరోచోట?

**పెబ్బేరు జనవరి 31 (జనం సాక్షి) :** పెబ్బేరు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు అడ్రస్సులు అంతుపట్టడం లేదు. 12 వార్డులకు గాను పోటీ చేస్తున్న అభ్యర్థులు వార్డులో చోట ప్రచారం మరోచోట అన్నట్లుగా తలనొప్పిగా మారింది. రిజర్వేషన్లు తారుమారు కావడంతో పరిస్థితి బోల్తా కొట్టిందిలే బుల్ బుల్ పిట్ట ఉన్నట్లుగా ఉంది. గతంలో రిజర్వేషన్లు అభ్యర్థులకు అనుకూలంగా ఉన్నప్పటికీ ఈసారి పూర్తిగా విభిన్న పరిస్థితులు ఉండడంతో అయోమయం కనిపిస్తుంది. సొంతవార్డులు కానప్పటికీ పోటీ చేస్తున్న అభ్యర్థులు వాటిల్ని కీలకంగా ఉండడంతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో ఊహకందని అంచనాలు కనిపిస్తున్నాయి చైర్మన్ అభ్యర్థి జనరల్ కావడంతో పోటా పోటీ ఎలా ఉంటుందన్నది ప్రశ్నార్థకంగా మారింది.

# ప్రచారంలో దూసుకెళ్తున్న అభ్యర్థులు

తూప్రాన్ జనవరి 31 (జనం సాక్షి):
మునిసిపల్ ఎన్నికల నామినేషన్ల పురం ముగియడంతో పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళు న్నారు ఇప్పటికే పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు గత నాలుగు రోజుల నుండి వారు సంబంధించిన వార్డులలో ఇంటి ంటికి పర్యటిస్తూ గెలిపించాలి అంటూ ఓటర్లను వేడుకున్నారు. నామినేషన్ ల పర్వం ముగియడంతో ప్రచారంలో దూసుకెళ్తున్నారు తమాబెట్ట గెలిపిం చుకోవడానికి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు టీం లను రంగంలోకి దించాయి. ఇప్పటికే ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గజ నియోజక వర్గం నుండి గెలిచిన సర్పంచ్లను కింద ఏర్పాటు చేసి వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థు లను గెలిపించాలని అభివృద్ధి బాట వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు మాజీ మంత్రి హరీష్ రావు బి ఆర్ ఎస్ అభ్యర్థులను ఎలాగైనా గెలిపించుకోవాలని ఉద్దేశంతో సిద్దిపేట నియోజకవర్గ నుండి తన అనుచరులను టీంలుగా ఏర్పాటు చేసి ప్రచారంలోకి దింపారు. తమ అభ్యర్థులని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామంటూ కాంగ్రెస్ అభ్యర్థులకు కాంగ్రెస్ టీంలు ప్రచారం చేస్తుండగా రెండేళ్లు అధికారంలో ఉండి ఏం చేయలేదని ఇక ముందు



చేస్తారని నమ్మకం ప్రజల్లో లేదని వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని తమ అభ్యర్థులను గెలిపించా లంటూ తూప్రాన్ అభివృద్ధి చేసింది తమ ప్రభుత్వమేనని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ డిఆర్ఎస్ పార్టీలు వేరే టీమ్లుగా ఏర్పడి ప్రచారాలు నిర్వహిస్తుండటంతో అభ్యర్థులు ఒక అడుగు ముందుకు వేసి ఎలాగైనా గెలవాలని ఉత్సాహంతో తూప్రాన్ కు చెందిన మాజీ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్త లు బెలూన్ లను ఏర్పాటు చేశారు ఇప్పటికే పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు తమ పార్టీ అధినాయకుడు ఆశీస్సులు పొంది పార్టీ ద్వారా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. నాలుగవ వార్డు ఎస్టి కి కేటాయి ంచడంతో రాథోడ్ జైపాల్ నాయక్ ఇప్పటికే ఇంటింటి ప్రచారం నిర్వహించారు నామినేషన్ల చివరి రోజు ఓటర్లతో భారీ ప్రదర్శనలు నిర్వహించారు.టికెట్ ఖరారైన వారు ప్రసార సామాగ్రి ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చారు. పార్టీ కనివారాలు పార్టీ గుర్తు పోస్టర్లు స్టిక్కర్ లు మొదలు వాటికి ఆర్డర్లు ఇచ్చారు. ఎలాగైనా గెలవాలని ఉత్సాహంతో మరికొందరు అభ్యర్థులు కొందరు అభ్యర్థులు ఎలాగైనా గెలవాలని ఉత్సాహంతో డబ్బుల సమీకరణలో నిమగ్నమయ్యారు. ఫిబ్రవరి 11న ఓటింగ్ ఉండటంత అనుచరులను బంధువులను పిలిపిం చుకొని ఇంటింటి ప్రచారం నిర్వహించాలంటూ ఓటర్లను అభ్యర్థించాలంటూ వేడుకుంటున్నారు పోటీ చేసే అభ్యర్థులు అందరు ప్రచారానికి తెరలేపారు.









## సీఎం కప్ క్రీడలు పకడ్బందీగా నిర్వహించాలి: ఎంపీడీవో శ్రీనివాసరావు

వీపనగండ్ల,జనవరి 31 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల కేంద్రంలో ఫిబ్రవరి 2వ తేదీ నుండి సీఎం క్రికెట్ క్రీడలను నిర్వహించాలని సీఎం కప్ క్రీడా మండల చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. వీపనగండ్ల,కల్వరాల తూంకుంట గ్రామాల క్లస్టర్లతో నిర్వహించిన సమావేశంలో క్లస్టర్ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయిలో నిర్వహించే సీఎం కప్ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడలకు వచ్చే క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లు చేయాలని క్రీడలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.ఈ క్రీడల్లో ముఖ్యంగా యువత పాల్గొనాలని సలహా ఇచ్చారు.ఈ సమావేశంలో మండల తహసీల్దార్ వరలక్ష్మి,ఎస్సై కె.రాణి, మండల విద్యాధికారి నరసింహ, గ్రామ సర్పంచ్ పార్వతమ్మ,వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ తప్పనిసరి

**- మండల విద్యాధికారి రాజశేఖర్**



నాగల్గిద్ద జనవరి 31 (జనం సాక్షి) : ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి అని నాగల్గిద్ద మండల విద్యాధికారి రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని తోర్నాల్ గ్రామ ంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు రచ్చ నిర్మలా పదవి విర మణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజ శేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరికి పదవి విరమణ ఉంటుందన్నారు. పదవిలో తాము చేసిన సేవలే గుర్తింపునిస్తాయని తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలిని స్థానిక సర్పంచ్ సంగమేశ్వర పాటి తో కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మనూర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజు,గ్రామ ఉప సర్పంచ్ అంబోజీ,మాజీ సర్పంచ్ సంగారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు,ఖలీద్, హాఫీజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి భవనం నిర్మాణానికి పూజ

**– పాల్గొన్న దొడ్ల కవిత**

వీపనగండ్ల జనవరి 31 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను కోరారు.భవన నిర్మాణానికి నాణ్యమైన పరికరాలు సిమెంటు, ఉక్కు వాడాలని సలహా ఇచ్చారు.త్వరగా భవన నిర్మాణం పూర్తి చేస్తే చిన్నారులకు విద్యను అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి, కాంట్రాక్టర్ మైలారం తాండ సర్పంచ్ శివ నాయక్, గ్రామ ఉపసర్పంచ్ వెంకటయ్య, గ్రామ కార్యదర్శి కరుణాకర్, మాజీ సర్పంచ్ విజయ్, పంచాయతీ రాజ్ వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్, ద్రవ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**డీఎస్పీ నల్లపు లింగయ్య**

నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 31 (జనం సాక్షి): రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని డీఎస్పీ నల్లపు లింగయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. శనివారం రోడ్డు భద్రత మాసోత్సవాలు–2026 సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రం లో రోడ్డు ప్రమాదాల నివారణే ముఖ్య లక్ష్యంగా నెల రోజుల పాటు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ రూల్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలను రోడ్డు రవాణా శాఖ అధికారులు, జిల్లా పోలీస్ శాఖ సంయుక్తంగా నెల రోజులపాటు వివిధ రూపాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రం లోని మినీ స్టేడియం గ్రౌండ్ నుండి ఓల్డ్ బస్టాండ్ మీదుగా సత్యనారాయణ చౌరస్తా వరకు భారీ అవగాహన ర్యాలీని మద్యం వద్దు ప్రాణం ముఖ్యం, హెల్మెట్ ధరిస్తే ప్రాణాలకు భద్రత, సీట్ బెల్టు కట్టుకోండి సురక్షితంగా గమ్యానికి చేరుకోండి, అధిక వేగం ప్రమాదానికి ఆహ్వానం వంటి నినాదాలు చేస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచడం, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను తెలియజేయడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య




మాట్లాడుతూ ముఖ్యం గా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అధికవేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్ చేయడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి కారణాలు ఉన్నాయని, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అవి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,అధిక వేగం తో వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియ మాలను కచ్చితంగా పాటిం చాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాల పాటింపు ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు,యువత రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, తమ ఇంట్లో తల్లి దండ్రులకు అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లకు, ఇరుగు పొరు గు వారికి, రోడ్డు భద్రత నియ మాలు పాటించాలని వాళ్లకు అవగాహన కలిగేలా ఇంట్లో చెప్పాలని సూచించారు. అనంతరం సత్యనారాయణ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి విద్యార్థులు ప్రజలు వాహనదారులు అధికారులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఓ మెగా గాంధీ, ఆర్టీసీ డిఎం. లావణ్య, సీఐ శివశంకర్, ఎంవి ఐ బోధిశ్రీ ఆర్ అండ్ బి ఈఈ వెంకటరమణ, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, కృష్ణ చైతన్య, ఏఎంవిఐలు సాయి తేజ రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐఐటీ హైదరాబాద్ ఎక్స్‌పోజర్ విజిట్ కు తరలివెళ్లిన పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు

సంగారెడ్డి టౌన్ జనవరి 31 (జనం సాక్షి)
జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల జీవితాల్లో ఆశల దీపం వెలిగించే వినూత్న కార్యక్రమానికి తొలిసారి శ్రీకారం చుట్టింది. శనివారం దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటీ హైదరాబాద్ కు పారిశుద్ధ్య కార్మికుల పిల్లలను ఎక్స్‌పోజర్ విజిట్ జీహెచ్ఎంసీ తీసుకెళ్లింది. ప్రతి సర్కిల్ నుంచి ముగ్గురు చొప్పున సుమారు 180 మందిని 6 బస్సుల ద్వారా ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ సందర్శనకు జీహెచ్ఎంసీ అధికారులు తీసుకెళ్లనున్నారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఈ విజిట్ కొనసాగుంది. ఈ విజిట్ ద్వారా ఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులతో పరస్పర చర్చ, అకడమిక్ భవనాలు, గ్రంథాలయాలు, ఇన్నోవేషన్ సెంటర్ల సందర్శన, ప్రేరణాత్మక సమావేశాల ద్వారా ఈ పిల్లలకు ఒక ప్రపంచ స్థాయి విద్యా వాతావరణాన్ని జీహెచ్ఎంసీ పరిచయం చేయనుంది. చాలా మంది పిల్లలు తొలిసారి ప్రపంచ స్థాయి విద్యా సంస్థను సందర్శించనున్నారు. ఐఐటీ హైదరాబాద్‌లోని ఈ-సెల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ నిర్వహిస్తుంది. రవాణా, భోజనం, భద్రత, మార్గదర్శక సహాయం వంటి అన్ని ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపట్టి, ప్రతి పిల్లవాడికి ఆత్మవిశ్వాసం కలిగించేలా జిహెచ్ఎంసి చర్యలు తీసుకుంటుంది. జీహెచ్ఎంసీ పారి శుద్ధ్య కార్మికుల పిల్లల ను ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ ఎక్స్పోజర్ విజిట్‌కు తీసుకెళుతుండడం పట్ల జిహెచ్ఎంసిని పలువురు ప్రశంసిస్తున్నారు.



## కానుగుల సరస్వతి మరణం తీరనిలోటు

**– కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం**
**– సర్పంచ్ సునీత రాజశేఖర్ రెడ్డి**

ఉర్కొండ జనవరి 31 (జనం సాక్షి)
గ్రామానికి చెందిన కాలుగుల సరస్వతి ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని , కుటుంబానికి అండగా ఉంటానని సర్పంచ్ సునీత రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన కానుగుల సరస్వతి జడ్చర్ల మార్కెట్ యార్డులో జరిగిన ప్రమాదంలో మరణించడం జరిగింది. శనివారం రోజు వారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా పదివేల రూపాయలు కుటుంబానికి అందజేయడం జరిగింది. సర్పంచ్ బెక్కెరి సునీత రెడ్డి మాట్లాడుతూ కానుగుల యాదయ్య కుటుంబానికి ఎల్లవేళలా అండగా



ఉంటానని ఏలాంటి ఆపదొచ్చిన నేనున్నానని అట్టి కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుబ్బ భాగ్యరాణి శివ, గ్రామస్తులు కానుగుల బుచ్చయ్య, పాపిశెట్టి ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి ,శేఖర్ రెడ్డి, రాములు, సిహెచ్ రాజు, వార్డు సభ్యులు శేఖర్, కిషోర్ రెడ్డి, తిరుపతయ్య, వెంకటయ్య, బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో జనవరి31 జనంసాక్షి
వనపర్తి పట్టణం 23వ వార్డు చెందిన మురళీధర్ రెడ్డి, మృతి చెందారు అన్న విషయాన్ని తెలుసుకున్న,ఎమ్మెల్యే మేఘారెడ్డి, శనివారం బాధిత కుటుంబాన్ని



ప్రమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మురళీధర్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మురళీధర్ రెడ్డి మృతి చెందడానికి గల కారణాలను కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవసరాలు ఉన్న తనను ఎప్పుడైనా సంప్రదించ వచ్చునని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ అధ్యక్షులు ఎత్తం రవి, పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చరిత్రపై అవగాహన పెంచుకోవాలి



నంగునూరు, జనవరి 31 (జనం సాక్షి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంగునూరు నంగునూరు గ్రామానికి చెందిన కొలిపాక శ్రీనివాస్ తెలంగాణ చారిత్రక బృందం సభ్యునిగా తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో సంచరించి అనేక చారిత్రక విషయాలను బయటకు తీశారని నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి అన్నారు. నంగునూరు గ్రామానికి చెందిన ఔత్సాహిక చరిత్రకారుడు నంగునూరు చరిత్ర పుస్తక రచయిత కొలిపాక శ్రీనివాస్ నంగునూరు చరిత్ర పుస్తకాన్ని నంగునూరు జడ్.పి. హెచ్.ఎస్.పాఠశాల గ్రంథాలయానికి శనివారం బహుకరించారు.

కొత్త తెలంగాణ చారిత్రక బృందం సభ్యుడు అయిన కొలిపాక శ్రీనివాస్ తన స్వగ్రామం నంగునూరుకు సంబంధించిన చారిత్రక విషయాలను పరిశోధించి "నంగునూరు చరిత్ర"రచించారు. ఈ సందర్భంగా పాఠశాల రామస్వామి మాట్లాడుతూ కొలిపాక శ్రీనివాస్ కృషిని అభినందించారు. చరిత్రపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. చరిత్ర తెలుసుకుంటూనే భవిష్యత్తు నిర్మించుకోవాలని తెలిపారు. తెలంగాణ కొత్త చారిత్రక బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ తాను స్వతహాగా ఉన్న ఆసక్తితో అనేక ప్రాంతాలలో ఉన్న చారిత్రక విషయాలను తెలుసుకుంటూ, కొత్త చరిత్ర విషయాలను బయటకి వెలికి తీస్తున్నారని తెలిపారు. చారిత్రక పూర్వ యుగం కాలం నాటి రాతి పరికరాలు, టెర్రకోట బొమ్మలు, వర్తమాన మహావీర విగ్రహం, ఆది మానవుల సమాధులు, యుద్ధ వీరుల విగ్రహాలు లాంటి అనేక చారిత్రక విషయాలను పరిశోధించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, గిరి తిరుపతి, వై.రాంగోపాల్ రెడ్డి, కొత్తపల్లి రవి,నగేశ్, రాజమౌళి, రాజు, సుశీల, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## తపస్ కాలమానిని ఆవిష్కరణ

నంగునూరు, జనవరి 31 (జనం సాక్షి) ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాలని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి ఉపాధ్యాయులకు సూచి ంచారు. నర్మెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) 2026 నూతన సంవత్సర కాలమానిని శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో ఉపాధ్యాయుడి స్థానం చాలా గొప్పదని చెప్పారు. విద్యార్థులను దేశభక్తులుగా భావిభారత పౌరులుగా తీర్చిది ద్దాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు అందరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించి విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ జాతీయవాద ఉపాధ్యాయ సంఘం తపస్ లో పనిచేయడం గర్వకారణంగా భావించాలన్నారు. ఉపాధ్యాయ మిత్రులందరూ తపస్లో చేరి దేశ సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. తపస్ మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ




చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం విడనాడి వెంటనే ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను, డీఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలకు పిలుపునిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గడీల శ్రీకాంత్, వీరేశం, జైపాల్ యాదవ్, వెంకటేశం, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, చంద్రం, బాలమల్లు, శ్రీహరి, లక్ష్మీ నర్సయ్య, పులగూర్ల రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, రామకృష్ణ, సుమ, నాగలక్ష్మి, లావణ్య, ధరణి, ప్రసన్న పాల్గొన్నారు.


## ఎన్నికల రిటర్నింగ్ అధికారికి బీజేపీ అభ్యర్థి ఫిర్యాదు




మక్తల్, జనవరి 31 (జనంసాక్షి) గ్రామపంచాయతీ ఎన్నికల్లో పంచదేవ్ పహాడ్ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకుని తిరిగి మక్తల్ మున్సిపాలిటీలో 8వ వార్డులో ఓటు హక్కు కలిగి ఉండి ఒకటవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి రాజ్యాంగాన్ని ఓటు హక్కును దుర్వినియోగపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కట్టా సురేష్ గుప్తా నామినేషన్‌లో తిరస్కరించాలని బిజెపి అభ్యర్థి బి. రాజశేఖర్ రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డ్ కు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి కట్టా సురేష్ గుప్తా మక్తల్ మండలంలోని పంచదేవపాడు గ్రామంలో 4వ వార్డ్ నందు పోలింగ్ స్టేషన్ నంబర్ 4లో పీఎస్ రూం నెంబర్ 2 లో ప్రాథమిక పాఠశాల యందు గత గ్రామపంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగిం చుకున్నాడు. అదేవిధంగా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ బూత్ నంబర్ 18 వార్డ్ నెంబర్ 8లో వా చీూ 497 లొ ఓటు హక్కు కలిగియుండి 1వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. రాజ్యాంగం ఇచ్చినటువంటి ఓటు హక్కును దుర్వినియోగ పరుస్తున్న 1వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కట్టా సురేష్ గుప్తా నామినేషన్ను తిరస్కరించాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. సమాజంలో ఒక బాధ్యత కలిగిన వ్యక్తి రాజ్యాంగం ఇచ్చినటువంటి హక్కును ఈ విధంగా దుర్వినియోగంచేయడం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కట్టా సురేష్ గుప్తా నామినేషన్ను తిరస్కరించాలని, ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఫిర్యాదులో డిమాండ్ చేశారు.

## శివనామస్మరణతో మారుమోగిన మల్దకల్

మల్దకల్ జనవరి 31 (జనంసాక్షి)ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు తిమ్మప్ప స్వామి దివ్య క్షేత్రంలో శివ స్వాములు శనివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ స్వామీజీ హాజరయ్యారు. ముందుగా శ్రీ తిమ్మప్ప స్వామిని ఈశ్వర ఆలయంలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎస్ ఎల్ వి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన శివ స్వాముల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ నియమ నిష్టలతో మండలం రోజులు దీక్ష స్వీకరించిన శివ స్వాముల పూజలతో గ్రామాలు దేవాలయాలు భక్తిని చాటుకున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని రూపుమాభి దైవచింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం శివ స్వాముల బిక్ష కార్యక్రమాన్ని యువ నాయకులు అనిల్ పట్వారి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని పలు గ్రామాల శివ స్వాములతో పాటు హిందూ బంధువులు పాల్గొన్నారు.






## కుల వివక్షలు వద్దు : ఎస్ఐ

పాపన్నపేట, జనవరి 31 (జనంసాక్షి): గ్రామాల్లో కుల వివిక్షకు తావు లేకుండా ప్రజలు ఒకరినొకరు గౌరవించు కుంటూ జీవించాలని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మండల పరిధి లోని మల్లంపేట గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహిం చారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని,ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైనా వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వారికీ సూచించారు. ఈసందర్భంగా అధికారులు మహేష్,స్వామి,రాజశేఖర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సోషియల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు సరికాదు

### పేట చైర్మన్ అభ్యర్థిని ప్రకటించలేదు

### జిల్లా ఎన్నికల ఇంచార్జి కొత్తకాపు రతంగ పాండు రెడ్డి



నారాయణపేట జనవరి 31(జనం సాక్షి): భారతీయ జనతా పార్టీ నారాయణపేట మున్సిపల్ చేర్మెన్ అభ్యర్థిగా ఎవరిని ప్రకటిం చలేదనీ జిల్లా ఎన్నికల ఇంఛార్జి కే.రతంగ్ పాండురెడ్డి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.. కానీ సోషల్ మీడియాలో కొన్ని పేపర్లలో ఒక్కపేరు మాత్రమే బిజెపి చైర్మెన్ అభ్యర్థి అని జరిగే ప్రచారం చేయడం సమంజసంకాదని అన్నారు. పార్టీ తరపున నలుగురు అభ్యర్థులు చేర్మెన్ కొరకు పోటీపడు తున్నారు అని తెలిపారు. మొన్న జరిగి న పత్రికా సమావేశంలో మీడి యా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు స్వయంగా ఎంపీ అరుణమ్మ జవాబు చెప్పడం జరిగిందన్నారు. బిజెపి పార్టీ చేర్మెన్ అభ్యర్థిని ప్రకటించ లేదు అని తెలిపారు. ఎన్నికల ఫలితాల తర్వాతనే పార్టీ అధిష్టానం నిర్ణయం ప్రకారం చేర్మెన్ అభ్యర్థిని ఎన్నుకోవ డం జరుగుతుం దన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇటు వంటి వాటిని నమ్మకుండా వార్డులలో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయా లని కోరారు. పార్టీ తరపున మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.

## ముగిసిన సీఎం కప్ టోర్నమెంట్

### - విజేతలకు బహుమతులు అందజేసిన స్పెషలాఫీసర్

రాయికోడు, జనవరి 31,(జనం సాక్షి) మండల కేంద్రమైన రైకోడ్ లోని రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన సీఎం కప్పు మండల స్థాయి క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయి. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్, ఎంపీడీవో ఎంఏ షరీఫ్, మండల విద్యాధికారి మామయ్య, వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్రని లతో కలిసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమేనని తెలిపారు. గత మూడు రోజుల పాటు క్రీడా పోటీలు నిర్వహించి విజయవంతం పరిచిన మండల అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరేష్, ఆర్ ఐ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వైస్ చైర్మన్ వినయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి విట్టల్, నాయకులు మక్సుద్, రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాల కరస్పాండెంట్ కె పాండు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్ట్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

### - జర్నలిస్టు సంక్షేమానికి కృషి చేస్తా

సంగారెడ్డి టౌన్ జనవరి 31 జనం సాక్షి :సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రూపొందించిన 2026 డైరీని శనివారం సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వం కృషి చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం నూతన జీఓని తీసుకొచ్చి జర్నలిస్టులకు కలరాస్తుందని విమర్శించారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం కాబట్టి ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు సాయినాథ్, ఉపాధ్యక్షులు ఎర్ర వీరేందర్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, సునీల్, కోశాధికారి నాగభూషణం, పుండరీకం, లక్ష్మణ్, నర్సింలు, కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ తో క్రీడాకారులకు ప్రోత్సాహం



మహమ్మదాబాద్,జనవరి 31 జనంసాక్షి : తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్ తో క్రీడాకారులును ప్రోత్సహిస్తుందని,ఎంఈఓ రాజునాయక్ అన్నారు.శనివారం నాడు మహమ్మదాబాద్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సీఎం కప్ క్రీడాల పోటీలకు ముఖ్యఅతిథులుగా,ఎంపీడీవో నరేందర్ రెడ్డి,సర్పంచ్ రామ్ లాల్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ,మాజీ ఎంపీపీ శాంతిరంగ్య,హాజరై ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 2026-సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించేందుకే సీఎం కప్ క్రీడలను ఏర్పాటు చేశారు అని అన్నారు.గ్రామాలలో ఎంతోమంది ప్రతిభ ఉన్న విద్యార్థులు ఈక్రీడలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈపోటీలతో,గ్రామ మండల జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించి.విద్యార్థులు మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలి.గ్రామీణ ప్రాంతాలలో క్రీడా ప్రతిభ కలిగివున్న క్రీడాకారులుకు ప్రభుత్వం తగిన ప్రోత్సవం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వేణుగౌడ్ పత్తి గోపాల్,వివిధ గ్రామ సర్పంచులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నంగునూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆధార్ సేవలు పునః ప్రారంభం

నంగునూరు జనవరి 31( జనం సాక్షి ) నంగునూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆధార్ సేవలు పునః ప్రారంభించినట్లు ఆధార్ నిర్వాహకుడు అనంతారం నగేష్ తెలిపారు.ప్రభుత్వానికి సంబంధించిన దాదాపు ప్రతి పనికి ఆధార్ కార్డు తప్పనిసరి కావడంతో, ప్రజల సౌకర్యార్థం ఈ ఆధార్ సేవలను తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ ఆధార్ కేంద్రంలోఆధార్‌లో మొబైల్ నంబర్ మార్పు,ఫోటో మార్పు, బయోమెట్రిక్ (వేలిముద్రలు, కంటి స్కాన్) సవరణలు, నూతన ఆధార్ కార్డు నమోదు, ఐదు




సంవత్సరాలు నిండిన ప్రతి బాలుడి ఆధార్‌కు బయోమెట్రిక్ నవీకరణ,చిరునామా (అడ్రస్)

సవరణలు వంటి సేవలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.ఈ సేవలను పొందాలనుకునే వారు తప్పనిసరిగా సంబంధిత ఋజువు పత్రాలు (ఆధార్ కాపీ, అడ్రస్ ప్రూఫ్, జనన ధృవీకరణ పత్రం, ఇతర ప్రభుత్వ గుర్తింపు పత్రాలు) తీసుకువచ్చి సేవలు పొందాలని సూచించారు.

ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగా అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆధార్‌కు సంబంధించిన సవరణలు, నవీకరణలు చేసుకోవాలని ఆధార్ నిర్వాహకుడు అనంతారం నగేష్ విజ్ఞప్తి చేశారు.



## గట్టుకాడిపల్లి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో మాజీ మంత్రి

### వేదపండితుల సాదర స్వాగతం,ఆశీర్వాదం

వనపర్తి బ్యూరో జనవరి 31జనంసాక్షి

గణపురం మండలంలోని గట్టుకాడిపల్లి అలిమేరు మంగ సహిత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గట్టుకాడిపల్లి వెంకటేశ్వరస్వామి మహిమాన్విత దేవుడు అని మహిమగల క్షేత్రంగా ప్రజలు కొలుస్తున్నారని అనతి కాలములోనే స్వామి వారి మహిమలతో అత్యంత ప్రాచుర్యం పొందినట్లు తెలిపారు. కె.సి.ఆర్ హయాంలో ఇట్టి క్షేత్ర అభివృద్ధికి కృషిచేశామని రాబోవు కాలములో కూడా ఆలయ అభివృద్ధికి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. వేదపండితుల మంత్రోచ్చారణలతో కొనసాగుతున్న సుదర్శన యాగములో పాల్గొని పూజలు నిర్వహించారు అనంతరం వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి,పట్టువస్త్రాన్ని బహుకరించి ఆశీర్వదించారు. నిరంజన్ రెడ్డి వెంట మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,రాళ్ళ.కృష్ణయ్య నాయకులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి

### - ఆలయ అభివృద్ధికి రూ. 25000 విరాళం



నంగునూరు జనవరి 31 (జనం సాక్షి) సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, కోనాయిపల్లి గ్రామంలో బ్రహ్మండంగా నిర్వహించిన శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు, భక్తులు ఘనం గా స్వాగతం పలికారుఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, స్వామి వారి దయతో ఆయన చల్లని చూపు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ.25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మరియు ఆలయ కమిటీ సభ్యులు వంగ రాజేశ్వర్ రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దువ్వల మల్లయ్య, ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మ విష్ణువర్ధన్ రెడ్డి,నిమ్మ ప్రదీప రెడ్డి, సిద్దన్నపేట సర్పంచ్ సంగు పురేందర్, మాజీ సర్పంచ్లు అరగొండ వెంకటేశం, పిల్లి వెంకటేశం, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, మల్లమారి రాజు, రాధారం శ్రీనివాస్, నిమ్మ నరసింహ రెడ్డి, నిమ్మ బాపు రెడ్డి, దువ్వల చంద్రం, పెద్ది శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శంషాల్లాపూర్‌లో ఘనంగా పాత పంటల జాతర







న్యాల్ కల్, జనవరి 31, (జనం సాక్షి) : మండలంలోని శంషాల్లాపూర్ గ్రామంలో పాత పంటల జాతర ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసా గుతున్న జాతరను శంషాల్లాపూర్ లో స్థానిక సర్పంచ్ అశ్విన్ పాటిల్ ప్రారంభించారు. సంస్థకు చెందిన మహిళలు, వివిధ గ్రామాలకు చెందిన మహి ళా రైతులు, రైతులు, రైతు కూలీలు, స్థానిక ప్రజానీకం అధిక సంఖ్యలో తరలివచ్చి జాతరస్థలంలో పాల్గొన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాత పంటల జాతర ఉత్సవాలు జరిగాయి. ఆట, పాటలు, డప్పు వాయిద్యాల మధ్య మహిళలు, రైతులు ఉత్సాహంగా ఆడి పాడారు. వివిధ రకాల చిరు ధాన్యాలను ప్రదర్శించి ప్రాధాన్యతను వివరించారు. స్థానిక సర్పంచ్, డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాలు, సాగు విధి విధానాలపై అవగాహన కల్పించారు. అందంగా అలంకరించిన ఎద్దుల బండ్లతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు పాటించాలి

ఎన్‌హెచ్ఏఐ జనరల్ మేనేజర్ శాలిని






**తూప్రాన్ జనవరి 31 (జనం సాక్షి):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద రోడ్డు భద్రత అవగాహన సమావేశం ఘనంగా నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవానికి సంబంధి ంచిన కరపత్రాలు, స్టికెర్లు, క్యాప్స్, క్యాలెండర్లు, బ్యానర్లను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ బేబీ షాలిని, తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్ గంగరాజు, వైద్యులు, హైవే అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డీజీఎం బేబీ షాలిని మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా 31 రోజులలో 31 రోజులు నిరంతరంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అత్యంత అభినందనీ యమని తెలిపారు. సాధారణంగా కొన్ని రోజులకే పరిమితమయ్యే కార్యక్రమాలకు భిన్నంగా, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ నిరంతరం ప్రజా మేలుకోసం పనిచేస్తోందని ప్రశంసించారు.

తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రంగ కృష్ణ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అవగాహనతో పాటు సమాజాన్ని వేధిస్తున్న మద్యం, గంజాయి,




బెట్టింగ్, బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కూడా ఎంతో అవసరమని తెలిపారు. తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ అమర్ సింగ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో తొలి ఒక గంట అత్యంత కీలకమని, దానినే 'గోల్డెన్ అవర్'గా పిలుస్తారని తెలిపారు. జిపిఈఎల్ ప్రాజెక్ట్ మేనేజర్ ఉపేంద్ర కుమార్ మాట్లాడుతూ, తమ పరిధిలోని జాతీయ రహదారిపై వాహనదారులకు అత్యంత సురక్షితమైన ప్రయాణాన్ని అందించడం తమ ప్రధాన బాధ్యత అని అన్నారు. తూప్రాన్ ఎస్ఐ గంగరాజు మాట్లాడుతూ, మైనర్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని, ఈ విషయంలో తల్లిదండ్రులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా టెక్నికల్ మేనేజర్ రంగారావు మాట్లాడుతూ, జాతీయ రహదారులపై ఇంజినీరింగ్ మెరుగుదలలు, సురక్షిత రహదారి రూపకల్పన, ప్రమాద సూచికలు, రోడ్ సైనేజీలు ఏర్పాటు చేయడం ద్వారా భద్రతను మరింత పెంచుతున్నామని తెలిపారు. జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం అనేది కేవలం అవగాహన కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రజల ప్రవర్తనలో మార్పు తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది రజిని, మమత, జిఎంఆర్ సిబ్బంది రాజేంద్ర కుమార్, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్ పట్నాయక్, సిద్ధార్థ్, ప్రవీణ్, నీలేష్, మహేష్, హర్ష పచోరీ, చరణ్ కుమార్, రక్ష సిబ్బంది, టోల్ మేనేజర్ ప్రవీణ్, హైవే మెయింటెనెన్స్ కార్మికులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు – సీఐ రామ్ లాల్



మక్తల్, జనవరి 31 (జనంసాక్షి) మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ముఖ్య లక్ష్యంతో మక్తల్ పోలీసులు, హైవే అథారిటీ, రోడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా పర్యటించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరింత పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని సిఐ స్పష్టం చేశారు. ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ పరిశీలనలో మక్తల్ ఎస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, 167 హైవే అథారిటీ అధికారులు, రోడ్ సేఫ్టీ ఈఈ వెంకటరమణ, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివ్వంపేటలో బీఆర్ఎస్ ధర్నా



శివ్వంపేట జనవరి 31 జనంసాక్షి: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తున్నా నేపథ్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆదేశానుసారం శివంపేట మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయవలసి ఉంటుందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ శనివారం తెలిపారు. ఆ కార్యక్రమం తర్వాత ఉదయం 11 గంటలకు శివంపేట మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కాబట్టి సమస్త పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమానికీ తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా రమణ గౌడ్ పార్టీ శ్రేణులను కోరారు.

## ఎదురెదురుగా ఢీకొన్న వాహనాలు

ఇరువురి ప్రయాణికులకు తప్పిన ప్రమాదం

న్యాల్ కల్, జనవరి 31, (జనం సాక్షి) : అతివేగం, అజాగ్రత్తతో రెండు వేరు వేరు వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్న సంఘటన శనివారం సాయంత్రం మండలంలోని శ్రీ రేజింతల్ శ్రీ సిద్ధి వినాయక క్షేత్రం ముఖద్వారం వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బీదర్ – జహీరాబాద్ రోడ్డు మార్గాన ఓ వాహనం, జహీరాబాద్ – బీదర్ రోడ్డు మార్గాన మరో వాహనం ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఆయా వాహనాల్లో ఉన్న ప్రయాణికులకు తృటిలో ప్రమాదం తప్పింది.





## రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ తప్పనిసరి

మహమ్మదాబాద్,జనవరి 31జనంసాక్షి : రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఇకేవైసీ చేయించుకోవాలని రేషన్ షాప్ డీలర్ ల అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. తాసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి ఆదేశాల మేరకు.శనివారం నాడు మహమ్మ దాబాద్ మండలం రేషన్ షాప్ యజమానులు అంత కలిసి రేషన్ డీలర్‌రా గౌరవ అధ్యక్షుడిగా కే కృష్ణయ్య,అధ్యక్షుడిగా ఎన్ లక్ష్మయ్య ను, సెక్రెటరీగా, ఎన్ నరేందర్ గౌడ్ ను,ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భ ంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ స్థానికంగా ఉన్నరేషన్ షాప్ కు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.ఏకగ్రీవంగా ఎన్నుకున్న అధ్యక్షుడు లక్ష్మయ్య, నరేందర్ గౌడ్ ను,పూలమాలతో సన్మానించారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన తహసీల్దార్ బి. సుగుణ




ఖిల్లా ఘనపురం, 31, జనవరి, (జనం సాక్షి): ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో శనివారం కల్యాణ లక్ష్మి, షాదీ మూబారక్ లబ్ధిదారులు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తహసీల్దార్ బి. సుగుణ పాల్గొని ఆమె చేతుల మీదుగా 13 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు,ఈ కార్యక్రమం లో సింగల్ విండో మాజీ చెర్మన్ మురళీధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఆగారం పద్మమ్మ, అల్లామై పల్లి సర్పంచ్ దేవుజా నాయక్,జయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

<u>కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ - డైరెక్టర్ కేశమల్ల కృష్ణ</u>

<u>పెద్దాపూర్ గ్రామ ఉప్ప సర్పంచ్ చెన్నోజు - ప్రసాద్ చారి</u>

వెల్దండ జనవరి 31 ( జనంసాక్షి ) :వెల్దండ మండలం లోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన కాయతి వీరారెడ్డికి సిఎం రిలీఫ్ నిధి కింద మంజూరు అయినా రూ.60,000 చెక్కునూ శనివారం ఉదయం బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జక్కుల మల్లేష్ యాదవ్, కాటిక అంజయ్య, మాడుగుల నిరంజన్, లలిత మల్లయ్య, మమత అనిల్ కుమార్, నెంట శ్రీను, గంగాపురం శ్రీను, గంగాపురం శ్రీశైలం, =, హరిలాల్, ా, సుధాకర్, వీ,వెంకటేష్, కాటిక రాములు, ు కృష్ణయ్య, కొండల్ రెడ్డి, ా, వెంకటయ్య తదితరులు వున్నారు.





## గుండాల శివాలయం నూతన కమిటీ ఎన్నిక

వెల్దండ జనవరి 31 (జనంసాక్షి) : దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వెల్దండ మండలం గుండాల అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి శివాలయం చైర్మన్ గా మల్లేపల్లి సందీప్ రెడ్డి, సభ్యులు అరుణ్ నాయక్, మిరియాల పద్మ, కొమ్ము అంజయ్య, మల్లేష్ ముదిరాజ్, లింగమయ్య లను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్, సీఈఓ ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి రెండోసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి , నిరంతరం కృషి చేస్తానని, భక్తుల సౌకర్యార్థం కోసం త్రాగునీరు, బస చేయడానికి రూములు ఏర్పాటు చేస్తామని చెప్పారు.అనంతరం.. దేవా దాయ శాఖ ఇన్స్పెక్టర్ కవిత, ఈవో ప్రసాద్ ల సమక్షంలో నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. రానున్న బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేపల్లి పర్వత్ రెడ్డి, అర్చకులు కృష్ణయ్య శర్మ, శివకుమార్ శర్మ, నరహరి శర్మ, సురేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆలయ వార్షికోత్సవం



పాపన్నపేట, జనవరి 31 (జనంసాక్షి) : మండల పరిధి లోని నార్సింగి గ్రామంలో శనివారం ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం అట్టహాసంగా జరిగింది. అర్చకులు విశ్వనాథం శర్మ,నవీన్ శర్మ లు ఆంజనేయ స్వామి కి విశేష పూజలు,హోమం నిర్వహించారు. అనంతరం సీతా రాముల కళ్యాణం కన్నుల పండువగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది .

## మున్సిపాలిటీ ఆఫీసు ఎదురుగా ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసు మార్పు

చేర్యాల (జనంసాక్షి) జనవరి 31 : విద్యుత్ వినియోగదారులు కరెంట్ బిల్లు చెల్లింపు ఆఫీస్ ఈఆర్వో ఈఆర్ఓ (ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసు) వెంకట సాయి హాస్పిటల్ నుండి తూర్పు గుంటూరు పల్లి వెళ్ళే దారిలో కొత్త మున్సిపాలిటీ ఆఫీసు ఎదురుగా షిఫ్ట్ చేయడం జరిగింది అని, చేర్యాల మున్సిపాలిటీ పరిధి లోని మద్దూరు, దూళ్మిట్ట,కొమురవెల్లి మండలం అన్ని గ్రామాల ప్రజలు గమనించగలరు అని విద్యుత్ అధికారులు తెలిపారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

మల్దకల్ జనవరి 31 (జనంసాక్షి) : అది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి దేవాలయ సిబ్బంది ఆధ్వర్యంలో భక్తులకు సేవలు అందించారు.మాజీ ఎంపీపీ బిజ్వారం సత్యారెడ్డి అన్నదాన సత్రంలో దేవాలయం తరపున భక్తులకు అన్న పూర్ణ పూజలు నిర్వహించి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,బాబురావు, రామచంద్రారెడ్డి, రాముడుతదితరులు పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో రానించాలి

- సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్
- క్రీడల్లో గెలుపోటములు సహజమే
- సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్






సదాశివపేట జనవరి 31(జనం సాక్షి) యువతలో క్రీడా స్ఫూర్తి నింపడం కోసమే క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇశ్రితాబాద్ గ్రామ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్ అన్నారు. శనివారం ఇశ్రితాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒగ్గు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. ఈ క్రీడల ద్వారా మానసిక, శారీరక దృఢత్వంతో పాటు మంచి స్నేహభావం పెంపొందుతుందని, అలాగే సామాజిక సేవా భావాలు కలవడతాయని తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ యువతను ప్రోత్సహించాలనే భావనతో గ్రామస్థాయి క్రికెట్ పోటీలను పెట్టడం జరిగిందన్నారు. ఈ పోటీలు 31వ తేదీ నుంచి 1వ తేదీ వరకు 2 రోజుల పాటు గ్రామంలో అట్టహాసంగా కొనసాగుతా యని తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతకు రూ.10000, రన్నర్ కు రూ. 5000 ల నగదు బహుమతితో పాటు షీల్డ్ అందజేస్తామని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు గారకుర్తి రాములు, సయ్యద్ రసూల్, కోడూరి కృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ కట్టె గోషే శ్రీనివాస్, వార్డు మెంబర్లు ,మాజీ ఉప సర్పంచ్ మోసిన్, వెంకటాపురం గ్రామ ఉప సర్పంచ్ మహేందర్, నాయకులు రాజ్ కుమార్, పాండు,రమేష్, సునీల్,నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏదులలో రోడ్లు, పరిసరాల పరిశుభ్రత

- పాల్గొన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధాంసింగ్, గ్రామ సర్పంచ్ పరుశు రాం యాదవ్, ఉప సర్పంచ్ శేసిరెడ్డి, వార్డు మెంబర్లు

రేవల్లి, జనవరి 30 (జనంసాక్షి) వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ల 4 ఆధ్వర్యంలో శీతాకాల శిబిరం రెండవ రోజులో భాగంగా ఏదుల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ పరుశరాముడు, ఉప సర్పంచ్ శేశి రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధాంసింగ్ పూలమాలలు వేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తో కలిసి రోడ్లను శుభ్రపరిచారు. తదనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఏదుల గ్రామంలోని మెయిన్ రోడ్డు, ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రం చేయడమే కాకుండా స్వచ్ఛభారత్ - శ్రమదానం పాటించి, గ్రామంలోని మెయిన్ రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళకంపలు తొలగించడం, చెత్తను తీసి పరిసరాలను పరిశుభ్రం చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ పరుశురాం యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో



ఉప సర్పంచ్ శేషిరెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్స్ ధాంసింగ్, డా. రాఘవేంద్ర, వెంకటస్వామి, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి కుందేళ్ళ అర్జున్ యాదవ్, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు, సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం

## ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.సి బాధ్యులు డాక్టర్ ఓంప్రకాష్

నాగల్గిద్ద జనవరి 31(జనం సాక్షి). చదువే బంగారు భవిష్యత్తని ప్రతి చిన్నారి చదువుకోవాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ఖైసర్ అన్నారు. శనివారం వీధి బాలల దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ టాలెంట్ స్కూల్‌లో విద్యార్థుల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. విద్య బాలల హక్కు అని, విద్యతోనే పిల్లల భవిష్యత్తు వెలుగులు నిండుతాయని, చదువే సమాజాన్ని సరైన దిశలో నడిపించే శక్తి అని పేర్కొన్నారు. బాలలపై ఎలాంటి వివక్ష, బాల కార్మిక వ్యవస్థ ఉండకూడదని, పిల్లలకు విద్య, ఆరోగ్యం, భద్రత వంటి హక్కులు తప్పనిసరిగా కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గైనికాడి సురేష్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కావేరమ్మపేటలో ఉచిత ఆయుర్వేద నాడి వైద్య శిబిరం

జడ్చర్ల, జనవరి 31 (జనంసాక్షి): మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట గ్రామ చవిడి వద్ద గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో నేడు ఆదివారం ఉచిత ఆయుర్వేద నాడి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు శనివారం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. రామ్ సంకల్ప్ ఆయుర్వేదిక్ ఆల్టర్నేటివ్ థెరపీ సెంటర్, గ్రామ భారతి జేపీ ఫామ్స్, శ్రీ జ్ఞానపీఠ ఆశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో కీ.శే. కూర పురుషోత్తమ ఆర్య 97వ జన్మదినోత్సవ సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యులు డాక్టర్ జె. దుర్గా ప్రసాద్ తెలిపారు. ఈ శిబిరంలో ముఖ్యంగా సయాటికా, నడుము నొప్పి, కీళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, తీవ్రమైన తలనొప్పి, సైనస్ సమస్యలతో బాధపడే వారికి ఆయుర్వేద నాడి పరీక్ష ద్వారా ఉచితంగా వైద్య సలహాలు, చికిత్స అందించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ శిబిరంలో డాక్టర్ జె. దుర్గా ప్రసాద్ చిరోప్రాక్టర్, డాక్టర్ జె. సుమలత ఆక్యుపంక్చర్ నిపుణులు రోగులను పరీక్షిస్తారని, గో ఆధారిత ఆహార అలవాట్లపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. పట్టణ, సమీప గ్రామాల ప్రజలు ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ భవానిమాత జయంతోత్సవాలు



దేవిని దర్శించుకున్న మఠాధి, పీఠాధి పతులు, వేలాది భక్తజనం



న్యాల్ కల్, జనవరి 31, (జనం సాక్షి) : తెలంగాణ - కర్ణాటక సరిహద్దు, న్యాల్ కల్ మండలం, రత్నాపూర్ గ్రామంలో శ్రీ భవాని మాత జయంతోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. 26వ వార్షికోత్సవ జాతర ఉత్సవాల్లో భాగంగా.. చివరి రోజు శనివారం దేవిని దర్శించుకునేందుకు స్థానిక భక్తులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, కర్ణాటకలోని బీదర్ ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. దేవాలయ మండపం, ఆవరణ, గ్రామంలోని ప్రధాన కూడలీలు భక్తులతో సందడి సందడిగా మారింది. ఉత్సవాల్లో భాగంగా ఉదయం వేద పండితులు దేవిని నయనానందకరంగా ముస్తాబు చేసి అభిషేకం చేపట్టారు. మధ్యాహ్నం వందలాది మహిళలతో బోనాల ఊరేగింపు, పురుషులతో పల్లకి సేవ, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేశారు. సంగ్ శెట్టి పాటిల్ స్వగృహం నుండి పల్లకి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భజన చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం తెలంగాణ, కర్ణాటక ప్రాంతాలకు చెందిన పలువురు మఠాధి, పీఠాధిపతులు ఉత్సవంలో పాల్గొని భక్తులకు మార్గదర్శనం చేశారు. సంగీత కచేరి చేపట్టారు. శ్రీ శంకర్ లింగస్వామి, శ్రీ జగదీశ్వరి మాత, శ్రీ బసవలింగ మహారాజ్, శివలింగ శివాచార్య బిచ్కుంద మహారాజ్, తదితర మఠాధి, పీఠాధిపతులు, భక్తులు ఈ భవాని మాతను దర్శించుకున్నారు.

# కొత్త డివిజన్ల ఏర్పాటు చేయాల్సిందే

**అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్**



అమీన్పూర్, జనవరి 31(జనం సాక్షి) మెరుగైన పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం కోసం అమీన్పూర్ సర్కిల్ పరిధిలో పిజెఆర్ ఎన్క్లేవ్ ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందార నరసింహా గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని మాధవపురి హిల్స్, జనప్రియ నైల్ వ్యాలీ, ఇాజ సువర్ణ వ్యాలీ, ఎమీ, వేదిరి. శిల్ప కాలనీలతో నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన దీక్షను శనివారం సందర్శించి ఆయన సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న అమీన్పూర్ పరిధిలో 1,20,000 ఓటర్లకు కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. దీని మూలంగా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడం సాధ్యం కాదని తెలిపారు. 30 వేల ఓటర్లకు ఒక డివిజన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న అమీన్పూర్ బీరంగూడ డివిజన్లతో పాటు కిష్టారెడ్డి పేట, పిజెఆర్ ఎన్క్లే పేరుతో నూతనంగా రెండు డివిజన్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయిపల్లిలో ఆర్థికఅక్షరాశ్యతపై అవగాహన సదస్సు



రాయికోడు, జనవరి 31,(జనం సాక్షి) తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సింగీతం బ్రాంచ్ వారి సౌజన్యం తో,రాయిపల్లి గ్రామ సర్పంచ్ కాశీ బసవరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో రాయిపల్లి గ్రామంలో శనివారం ఆర్థిక అక్షరాసిత పై కళాకారులచే అవగాహన కల్పించారు. మ్యాజిక్ షో ద్వారా మాటల ద్వారా పాటల ద్వారా గ్రామ ప్రజలకు అర్థమైనటువంటి రీతిలో ఆన్లైన్ డిజిటల్ సేవల గురించి సామాజిక భద్రత పథకాల గురించి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం, అటల్ పింఛనా యోజన పథకం, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త పై, పొదుపులపై, మెజీషియన్ ఎం. తేజ కుమార్, డప్పు ప్లేయర్ ఎం. వేణు గ్రామస్తులకు,మహిళలకు,మరియు రైతులకు అర్థమైనటువంటి రీతిలో తెలియ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాశీ బస్వరాజ్ పాటిల్ మాట్లాడుతూ, రైతులు సకాలంలో బ్యాంకులో అప్పులు రినీవల్ చేసుకొని సకాలంలో కొత్త రుణాలు పొందాలన్నారు. భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకోని బ్యాంకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని గ్రామస్తులకు, సూచించా రు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కాశీ రత్నప్పపటేల్,బ్యాంకు మిత్ర రుక్మిణి, గ్రామ మహిళ సంఘం అధ్యక్షురాలు శకుంతల, రైతులు,మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



## దేవాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే

అమీన్పూర్, జనవరి 31(జనం సాక్షి) దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడ బిహెచ్ఎల్ మెట్రో ఎన్క్లేవ్ కాలనీలో ఉన్న శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయం నాల్గవ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం అందజేశారు. అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ, శ్రీకాంత్, సీనియర్ నాయకులు దామోదర్, ఆలయ కమిటీ సభ్యులు,

## నిరుపేద కుటుంబానికి సర్పంచ్ ఆర్థికసాయం



వెల్దుర్తి జనవరి 31 జనం సాక్షి మండలంలోని రామాయపల్లి సర్పంచ్ పావని మహేందర్ శనివారం ఓ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పార్లం పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ అంత్యక్రియ లఖర్చుల నిమిత్తం ఐదువేల నగదుయూ ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామ సర్పంచ్ గా ఇకనుండి గ్రామంలో కష్టాకాలంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తన వంతు ఆర్థిక సాయం చేసి ఆదుకుంటానని తెలిపారు.

## పోలీస్ శాఖలో రామచంద్రారెడ్డి సేవలు అభినందనీయం

**- జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్**



వెల్దుర్తి జనవరి 31 జనం సాక్షి ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ అన్నారు. శనివారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రామచంద్రారెడ్డి పదవి విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఏఎస్పీ పాల్గొని రామచంద్రారెడ్డి దంప తులను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల్లో పోలీసు ఉద్యోగం ఎంతో కీలకమైందని 39 సంవత్సరాలు రామచంద్ర రెడ్డి నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహించి అంకిత భావంతో పనిచేశారన్నారు తన సర్వీస్ కాలంలో ఎలాంటి రిమార్కులు లేకుండా పదవి విరమణ పొందడంఅభినందనీ యమన్నారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో సిసిఎస్ ఎస్సైల డిసిఆర్ ఎస్సైలు రాజశేఖర్ రెడ్డి సందీప్ రెడ్డి కృష్ణమూర్తి పాల్గొన్నారు.






## వృద్ధాశ్రమంలో నిత్యావసర వస్తువులు పంపిణీ

అమీన్పూర్, జనవరి 31 (జనం సాక్షి)
వృద్ధాప్యంలో వృద్ధులను ఒంటరిగా కాకుండా వారిని అన్ని విధాలుగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సైబేజ్ కంపెనీ సీనియర్ సిఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ పేర్కొన్నారు. శనివారం అమీన్పూర్‌లో ఉన్న ది నెస్ట్ వృద్ధాశ్రమంలో గచ్చిబౌలిలో ఉన్న సైబేజ్ కంపెనీ ఆశ కార్యక్రమం ద్వారా వృద్ధులకు నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చిన్నపిల్లల మాదిరిగా చూసుకోవాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుండాల న్నారు. అనాధ శరణాలకు వృద్ధులకు సహాయం అందించడంలో తాము ముందు వరుసలో ఉంటామని తెలిపారు. కంపెనీ ఉద్యోగులు ఆశ్రమంలో ఉన్న వృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వృద్ధాశ్రమం నిర్వాహకులు వంశీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సైబేజ్ కంపెనీ ఉద్యోగులు తిరుపతి, బాల మహేశ్వరి, కిరణ్మయి పరమేశ్వరరావు శిల్ప, గోపికృష్ణ సాయిచంద్, రమేష్, ఫణి ప్రసాద్, అను లేఖ, సంతోష్, శాంత కుమార్ తదితరులున్నారు.

## టేకూర్‌లో పౌర హక్కుల దినోత్సవం



న్యాల్ కల్, జనవరి 31, (జనం సాక్షి) : మండలంలోని టేకూర్ గ్రామంలో పవర్ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎస్సై సుజిత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావులు హాజరై.. పౌర హక్కులు, బాధ్యతలు, తదితర అంశాలపై వివరించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి విశ్వేశ్వర్, కాంగ్రెస్ నాయకులు నగేష్, వీరన్న, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం రోడ్డుకు మరమ్మతులు

న్యాల్ కల్, జనవరి 31, (జనం సాక్షి) :
ఈ ఏడాది కురిసిన అతి భారీ వర్షాలతో పొలాలకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వరద ఉధృతితో రోడ్డు చిత్రమై రైతుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. సాగుచేసిన వివిధ రకాల పంటలను తరలించేందుకు ఒకింత ఇబ్బందులకు పడాల్సి వచ్చింది. ఎట్టకేలకు స్థానిక సర్పంచ్ ప్రవీణ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనరాజ్, తదితరుల చొరవతో చల్మగడ్డ దారికి మట్టితో మరమ్మతులు చేసి రైతులు రాకపోకలకు అసౌకర్యం కలగకుండా మరమ్మతులు చేపట్టారు. మొరుగునీరు దారిపై చేరకుండా ప్రత్యేకంగా పైపులైన్లను ఏర్పాటు చేశారు. గ్రామంలోని వివిధ కాలనీలో త్రాగునీటి సరఫరా చేసే పైప్లైన్ లీకేజీలను సైతం మరమ్మతులు చేపట్టారు. స్థానిక ప్రజానీకానికి త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక దృష్టిసారించారు.




# విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్యం

### ఎస్సీ సంక్షేమ శాఖ కార్యదర్శి డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి
### గురుకుల విద్యార్థులతో ముఖాముఖి





జడ్చర్ల, జనవరి 31 (జనంసాక్షి): గురుకులాల్లో విద్యా ప్రమాణాలను పెంచడమే లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ కార్యదర్శి డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి పేర్కొన్నారు. శనివారం జడ్చర్లలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు)ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా 5 వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 5వ తరగతి పాఠ్యపుస్తకాలను మరింత ఆకర్షణీయంగా మార్చాలని, విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి బేసిక్, ఇంటర్మీడియట్, అడ్వాన్స్డ్ స్థాయిల్లో బోధన అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులలో ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక నిపుణులను నియమించాలని సూచించారు. అనంతరం ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థుల ఫిజిక్స్ తరగతిని పరిశీలించారు. గ్రావిటేషన్, ఎలాస్టిసిటీ వంటి క్లిష్టమైన అంశాలను విద్యార్థులు వివరించిన తీరును చూసి ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలోని వెల్‌నెస్ సెంటర్, భోజనశాల, వసతి గృహాలు ఆర్.ఓ ప్లాంట్‌ను కార్యదర్శి తనిఖీ చేశారు. విద్యార్థులకు అందాల్సిన యూనిఫాంలు, పుస్తకాలు, కాస్మెటిక్స్ వంటి వస్తువులు సకాలంలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. పరిమిత వసతులతోనే విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. గణితం, సైన్స్ వంటి ప్రధాన సబ్జెక్టుల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. బోధనా నాణ్యత పెంచేందుకు తాత్కాలిక సిబ్బంది స్థానంలో శాశ్వత సిబ్బందిని, ప్రత్యేక హాస్టల్ వార్డెన్లను నియమించాలన్నారు. కేవలం ఉత్తీర్ణతే కాకుండా, 95 శాతం పైగా మార్కులు సాధించే విద్యార్థుల సంఖ్యను పెంచాలని, నీట్, జేఈఈ వంటి పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించేలా తీర్చిదిద్దాలని కోరారు. ఆన్‌లైన్ తరగతులు, హైబ్రిడ్ బోధన, డిజిటల్ కంటెంట్ వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో రాజీ పడకూడదని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎస్సీ వెల్ఫేర్ అదనపు కార్యదర్శి గీత, జాయింట్ సెక్రటరీలు శక్రు నాయక్, శర్మ, శ్రీనివాస్, అదనపు డైరెక్టర్ శ్రీధర్, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జోనల్ అధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి చెరువులో శవమై తేలి



వెల్దుర్తి జనవరి 31 జనం సాక్షి
ఇంటి నుండి మూడు రోజులక్రితం వెళ్లి అదృశ్యమైన ఓయువకుడు చెరువులో తేలి మృతి చెందిన సంఘటన వెల్దుర్తి మండలంలోని మహమ్మద్ నగర్ తండా లో శుక్రవారం జరిగింది.వెల్దుర్తి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెల్దుర్తి మండలంలోని మహమ్మద్ నగర్ తండా కు చెందిన రమావత్ గోపాల్ 38 గ్రామ శివారులోని చెరువులో గత మూడు రోజుల క్రితం చేపలు పట్టడానికి వెళ్లి ఇంటికి రాకపోవడంతో గురువారం ఉదయం చెరువుగట్టు వద్ద గోపాల్ బట్టలు ఇతర వస్తువులు లభించడంతో శుక్రవారం గజ ఇతగాలతో చెరువులో వెతకగా గోపాల్ మృతదేహం లభించింది మృతుని కుమారుడు రామావత్ ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు. . మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పాదయాత్రగా శ్రీశైలం తరలివెళ్లిన శివస్వాములు



శివ్వంపేట జనవరి 31 జనంసాక్షి :
గత నెల రోజులుగా నియమనిష్టలతో భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు ఉబయ సాయం సంధ్యా సమయాలలో గణపతి పూజ, రుద్రాభిషేకం, చేపట్టారు. అయితే శివ దీక్ష స్వీకరించిన శివ స్వాములు వారి సంకల్పంలో భాగంగా శ్రీశైలం పాదయాత్రగా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే శనివారం శివంపేట శివాలయంలో తెల్లవారుజామున 4 గంటలకు న్యాస పూర్వక రుద్రాభిషేకం చేపట్టి, ఆ తర్వాత నర్సాపూర్ శివాలయ శివ గురుస్వామి వీరప్ప ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. చివరగా ఇరుముడి పూజ చేపట్టి ఇరుముడులు కట్టుకొని శివంపేట నుంచి శ్రీశైలం వరకు శివ స్వాములు పాదయాత్రగా బయలుదేరారు. పాదయాత్రగా బయలుదేరిన స్వాములు ప్రతిరోజు 30 కిలోమీటర్ల చొప్పున పది రోజులలో 300 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేసుకొని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ద్వితీయ లింగం, అష్టాదశ శక్తి పీఠాలలో శక్తివంతమైన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్ల ను దర్శనం చేసుకుంటామని శివ స్వాములు చెప్పారు. పాదయాత్రగా బయలుదేరిన వారిలో శివంపేట శివాలయ సన్నిధానం గురుస్వామి కొడకంచి గణేష్ గౌడ్, దేవేందర్ గౌడ్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, మహేశ్, అనీల్ యాదవ్, నవీన్, రాజు, శివప్రసాద్ గౌడ్, నందీశ్వర్ గౌడ్, మహేందర్ తదితరులు వెళ్లారు.

# కుర్చీలు తొలగించి కింద కూర్చోమంటుండ్రు

## పాంబండ గ్రామపంచాయతీ ఎదుట వార్డుసభ్యుల ఆందోళన

## అగ్రవర్ణాల ముందు మేము కుర్చీలో కూర్చోవద్దా...?

## మేము ప్రజాస్వామ్యం లో లేమా అనీ వార్డు సభ్యుల ఆవేదన




శివ్వంపేట జనవరి 31 జనంసాక్షి: ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలిచిన నాటి నుండి మమ్మల్ని స్థానిక సర్పంచ్ సమతా వేణుగోపాల్ రెడ్డి భర్త అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గ్రామ పంచాయతీ ముందు పలువురు వార్డు సభ్యులు ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలోని పాంబండ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరుపున మెజారిటీ వార్డుసభ్యులు గెలుపొందగా, ఉపసర్పంచ్‌గా నాగనోళ్ల ఆంజనేయులును ఎన్నుకోవడం జరిగిందని, సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరుపున నాయిని సమతా వేణుగోపాల్ రెడ్డి గెలుపొందరని, అయితే ఎనిమిది వార్డుసభ్యులకు గాను కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 5 వార్డులు గెలుపొంది ఉపసర్పంచ్ స్థానాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకున్నది. మూడు వార్డు స్థానాలతో సరిపెట్టుకుని సర్పంచ్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇదంతా బాగానే ఉన్నాకానీ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యుల పదవి ప్రమాణస్వీకారం రోజున సర్పంచ్, ఉపసర్పంచ్ ఇరువురికి గతంలో మాదిరిగానే గ్రామపంచాయతీలో కుర్చీలు ఒకరి ప్రక్కన ఒకరికి ఉండేదని, ప్రమాణస్వీకారం తర్వాత సర్పంచ్ సమతా వేణుగోపాల్ రెడ్డి భర్త వేణుగోపాల్ రెడ్డి మాకు వేసిన కుర్చీలను సర్పంచ్ ఛాంబర్ ముందు నుండి తీయించారాని వార్డు సభ్యులు ఆరోపించారు. కుర్చీలు లేవు.. మీస్వంతంగా కుర్చీలు తెచ్చుకొండని గ్రామపంచాయతీ సిబ్బందితో చెప్పించడంతో కుర్చీలను మేమే స్వంతంగా తెచ్చుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మేము తెచ్చుకున్నవి వీల్ చైర్లు కావడంతో ఓర్వలేని సర్పంచ్ భర్త వేణుగోపాల్ రెడ్డి అధికారం చేతులుందని మమ్మల్ని కించపరిచే విదంగా వ్యవహరిస్తూ కుర్చీలనే అక్కడి నుండి తీసివేయించి, జీపిలోని స్టోర్ రూములో వేయించారాని ఆరోపించారు. కుర్చీలు తెచ్చుకున్నారా.. వ్యంగంగా విమర్శిస్తున్నాడని మహిళా వార్డు సభ్యురాలు బాలమణి ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు. అగ్రవర్ణాల ముందు అణగారిన వర్గాలము కుర్చీలపై కూర్చోవద్దా అంటూ వార్డుసభ్యులు నీరుడి శ్రీకాంత్, ఎర్ర శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. కుర్చీలు లేకుంటే నేల మీద కూర్చోవాలా అధికారులే తెల్పాలని, కుర్చీల విషయంలో మండల అధికారులు చర్యలు తీసుకోకుంటే మేము నేరుగా జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగనోళ్ల ఆంజనేయులు, దుబ్బ బాలమణి సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాస్, నీరుడి శ్రీకాంత్, కుమ్మరి యాదమ్మ గౌరయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్‌పై రేవంత్ కక్షా సాధింపు

**రేవంత్ రెడ్డికి మున్సిపల్ ఎన్నికల భయం పట్టుకుంది**

**ఫోన్ ట్యాపింగ్ డ్రామాను ఉపసంహరించుకోవాలి**

**జిల్లా పార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ గట్టు యాదవ్**

వనపర్తి బ్యూరో జనవరి 31 జనంసాక్షి

మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధిపొందడానికి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని గట్టు యాదవ్,రమేష్ గౌడ్ ఘాటుగా విమర్శించారు. 420హామీలు,6గ్యారంటీలు అమలు చేయలేక ఆధారాలు లేని ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ డ్రామాలు ఆడుతున్నారని తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు సహితం త్యాగం చేయుటకు సాహసించిన జాతిపిత కె.సి.ఆర్ పై రేవంత్ రెడ్డి కుట్రలు సాగనీయమని హెచ్చరించారు. కె.సి.ఆర్ పై లక్ష్యసాధింపు చర్యలను నిరసిస్తూ సి.ఎం దిష్టిబొమ్మను వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బి.ఆర్.ఎస్ శ్రేణులు దహనం చేశారు. ఈ కార్యక్రమములో హేమంత్ ముదిరాజ్,ధర్మా నాయక్ మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం. తిరుమల్,బండారు.కృష్ణ,ఆవుల.రమేష్,సయ్యద్.జమీల్,జోహెబ్ హుస్సేన్, మురళీ సాగర్,కవితా నాయక్,మంద.రాము, బొబ్బిలి.ప్రేమ్ కుమార్, ముద్దుసార్ తదితరులు పాల్గొన్నారు.



# బ్లాక్ గ్రానైట్ తవ్వకాలను నిలిపివేయాలి

## శిరసనగండ్ల గ్రామ రైతులు

ారకొండ, జనవరి 31(జనంసాక్షి)

మండల పరిధిలోని శిరసనగండ్ల గ్రామంలో 182 182 నెంబర్ సర్వేలో జరుగుతున్న బ్లాక్ గ్రైండర్ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని గ్రామ ప్రజలు రైతులు యువకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గతంలో ఈ పనులు ఆపాలని చాలాసార్లు అధికారులను కలిసి మొరపెట్టుకున్న ప్రయోజనం లేకపోయిందని రైతులు వాపోయారు. ఇప్పటివరకు 4 5 సార్లు గ్రైనేట్ తవ్వకాలు జరగకుండా రైతులు గ్రైనేట్ మిషన్ దగ్గరికి వెళ్లి గ్రైనేట్ పనులను ఆపడం జరిగిందని వారు తెలిపారు.అధికారులు ఇట్టి విషయాన్ని పట్టించుకోకపోవడంతో మళ్లీ గ్రైనేట్ తవ్వకాలను ప్రారంభించారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని అందరూ ఖండించాలని రైతులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు. ఈ పసుల శీను,ఈర్లపల్లి పెద్దిరాజు,కార్యక్రమంలో రైతులు చంద్రయ్య, బుచ్చయ్య,వెంకటయ్య,కృష్ణయ్య, మొగులయ్య,రామయ్య, శ్రీను, మల్లేష్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు గ్యార వెంకట్, రమేష్ సురేష్ విష్ణు రవితేజ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీవారి కల్యాణోత్సవం

**- పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి**

జడ్చర్ల, జనవరి 31 (జనంసాక్షి): జడ్చర్ల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మాజీ మంత్రికి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. స్వామివారి కల్యాణ వేడుకను డాక్టర్ లక్ష్మారెడ్డి తిలకించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలలో సోదరభావాన్ని



పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ ధర్మకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత వేరువేరుగా హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.



## మండల స్థాయి గేమ్స్ స్పోర్ట్స్ సెలక్షన్స్

మల్దకల్ జనవరి 31 (జనంసాక్షి)సీఎం కప్పు క్రీడలలో వాలీబాల్ ,కబడ్డీ, కోకో,ఫుట్బాల్ ఆటలు పోటీలు నిర్వహించారు.ఈ క్రీడలలో క్లస్టర్ స్థాయిలో ఉన్న అమరవాయి, ఎల్కూరు,బిజ్వారం,మల్దకల్ గ్రామాలు పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఇక్కడ సెలక్షన్ అయిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ ఇంచార్జ్ హెచ్ఎం రాజేశ్వర్ రెడ్డి,మండల సూపరిండెంట్ నరసన్న,డివైఎస్ఓ కృష్ణయ్య, పిడి సుహాసిని,సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుగా దిండికాడి గోపాల్



మహమ్మదాబాద్,జనవరి 31జనంసాక్షి :

మహమ్మదాబాద్ మండలం శనివారం నాడు నంచర్ల గ్రామ సర్పంచ్ గాయత్రి దేవి నివాసంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,సీనియర్ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా దిండికాడి గోపాల్ ను ఎన్నుకున్నారు.ఈసందర్భంగా నూతనంగా ఎన్నుకున్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుని గోపాల్ ని,శాలువలతో,బిఆర్ఎస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ పి వెంకటరామిరెడ్డి,మాజీ ఎంపిటిసి,అడివియ్య,గోపాల్ రెడ్డి, తిరుమల్ రెడ్డి,రఘు,సర్పంచ్ రాజయ్య,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# తల్లి పై కొడుకు, కోడలు దాడి

**- కూతురు ఫిర్యాదుతో కేసు నమోదు**

రేవల్లి, జనవరి 30 (జనంసాక్షి)

తల్లి పై కొడుకు, కోడలు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన రేవల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై వివరాల మేరకు రేవల్లి మండల కేంద్రానికి చెందిన తోకల నర్సమ్మ భర్త లింగయ్య, వీరికి నలుగురు కూతుర్లు, ఒక కొడుకు సంతానము కలరు. నర్సమ్మ ప్రస్తుతం తన కొడుకు భగవంతు, కోడలు లక్ష్మిలతో కలిసి నివాసం ఉంటుంది. గత కొన్ని రోజులుగా నర్సమ్మ ను కొడుకు, కోడలు తిట్టి కొట్టేవారు. ఈ నెల 27 వ తేదీన రాత్రి 10 గంటలకు కొడుకు భగవంతు కోడలు లక్ష్మిలు కలిసి నర్సమ్మను కట్టేతో కొట్టడంతో గాయాల య్యాయి. మరుసటి రోజు రేవల్లి లో ఉంటున్న పెద్ద కూతురు చూసి ఆసుపత్రికి చూపించి, శనివారం నర్సమ్మ కూతురు పర్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేవల్లి రజిత తెలిపారు.

## ఏకలవ్యలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ సుమన్ కుమార్**



వెల్దండ జనవరి 31 ( జనంసాక్షి ) : వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలోని కల్వకుర్తి ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయంలో 2026-2027 విద్య సంవత్సరానికి గాను కల్వకుర్తి ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలోని ఆరో తరగతి ప్రవేశానికి ఫిబ్రవరి 20 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సుమన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 10 నుండి 13 సంవత్సరాల లోపు ఉండాలని దివ్యాంగులైన విద్యార్థి విద్యార్థినులకు రెండు సంవత్సరాలు సడలింపు ఉంటుందని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సుమన్ కుమార్ తెలిపారు.



## తాసిల్దార్ ఉమాను సన్మానించిన ఉప సర్పంచ్ అనిశెట్టి నాగేంద్ర

చారకొండ జనవరి 31 (జనంసాక్షి)
మండల పరిధిలోని శాంతి గూడెం గ్రామ ఉపసర్పంచ్ అని శెట్టి నాగేంద్ర శనివారం తాసిల్దార్ ఉమాను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అనిశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ రైతుల, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తాసిల్దారును కోరారు. పాలనకు పార్టీ తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రావుఫ్, ఆర్ ఐ భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## వెల్దండలో ప్రజా యుద్ధనౌక గద్దర్ 78వ జయంతి వేడుకలు



వెల్దండ జనవరి 31 (జనంసాక్షి) :
వెల్దండ మండల కేంద్రంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం వెల్దండ గద్దర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో 78వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అర్థ శతాబ్దంగా పీడిత ప్రజల కోసం.. గన్నులో ఉండే తుపాకిని వెన్నులో ఇముడుచుకొని గోసి,గొంగడేసి కాళ్లకు గజ్జ కట్టి తన పాటలు, ఆలోచనలు ప్రజలలో పోరాట స్ఫూర్తిని నింపాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గద్దర్ కమిటీ చైర్మన్, కానుగుల జంగయ్య,బొజ్జయ్య, మిడ్జిల్ బాలయ్య, కొయ్యల పుల్లయ్య, గజిని శ్రీను, శశి కుమార్, ముదిగొండ రమేష్, ఈదులపల్లి శ్రీనివాసులు, జంగిలి కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించిన ఎండోమెంట్ ఆఫీసర్

కొత్తపల్లి జనవరి 31 (జనం సాక్షి)
కొత్తపల్లి మండలంలోని దుప్పటిగట్టు ఆంజనేయస్వామి టెంపుల్ పనుల ప్రారంభానికి ముందు ఎండోమెంట్ డిఈ శర్మ టెంపుల్ నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొడంగల్ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి, కాడ చైర్మన్ వెంకట్ రెడ్డి సహకారంతో ఆంజనేయస్వామి టెంపుల్ కి ఎండోమెంట్ నుండి 50 లక్షలు మంజూరు అయిన విషయం అందరికి తెలిసిందే. దానితో పాటు ఇంకా 1కోటి 3 లక్షలు ఇంకా అవసరం అవడంతో గ్రామస్థులందరూ ఇంకా ప్రభుత్వం నుండి సహాయం అందించాలని డిఈని అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ గంధం వెంకటయ్య, టెంపుల్ చైర్మన్ మొగిలి రెడ్డి, వైస్ ఛైర్మన్ హనుమంత్, వెంకట్రామూలు, నరేష్ యాదవ్, ఆంజనేయులు, రవీందర్ గౌడ్, రాజిరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## పిఆర్‌టి యుటిఎస్ ఆధ్వర్యంలో టెట్ రద్దుకై చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 31 (జనం సాక్షి):
ఎఐజాక్టో పిలుపు మేరకు పిఆర్‌టి యుటిఎస్ మెదక్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల మేడి సతీష్ రావు ఎం సామ్యా నాయక్ గార్ల ఆధ్వర్యం లో ఫిబ్రవరి 5న సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ "చలో ఢిల్లీ' పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య హక్కు చట్టం 2009 లోని సెక్షన్ 23న సవరించి 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ మినాయింపు ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సబాని శ్రీనివాస్, జిల్లా మాజీ అధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్, ఎస్ టి యు మాజీ ప్రధాన కార్యదర్శి పోచయ్య, సురేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి శంకర్ రెడ్డి శ్రీకాంత్, స్వామి నాగరాజ్ గౌడ్, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెమింగ్ కంపెనీ సేవలు అజరామరం

### - సర్పంచ్ వెంకటేశ్వర్
### - ప్రభుత్వ కళాశాలకు బెంచీలు అందజేత




శివ్వంపేట జనవరి 31 జనంసాక్షి: శివ్వంపేట మండలం నవాబ్ పేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఫ్లెమింగ్ ల్యాబోరెటారీస్ కంపెనీ గ్రామాలలో అందిస్తున్న సహకారం అజరామరామని శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ అన్నారు. ఫ్లెమింగ్ కంపెనీ సహకారంతో శివ్వంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం 25 బెంచీలను శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజకు అందజేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల ఇబ్బందులను ఫ్లెమింగ్ కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి కాలేజీ విద్యార్థులు కూర్చొని చదువుకునే విధంగా బెంచీలు అందించిన ఫ్లెమింగ్ కంపెనీ యాజమాన్యనికి కళాశాల విద్యార్థుల తరుపున, శివ్వంపేట ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లెమింగ్ లేబరోటారీస్ కంపెని ఎచ్ఆర్ మేనేజర్ రాజేంద్ర, కంపెని పర్యావరణ ఇంచార్జి రత్నాకర్, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, అధ్యాపకులు నాగమణి, గంగాధర్, పేనిల్, యాదయ్య, శంకర్ నాయక్, కమలాకర్, బాబు, వేణు, సిబ్బంది పాల్గొన్నారు.



## పిన్నింటి దాసు కళాబృందాన్ని అభినందించిన సీపీ

చేర్యాల (జనంసాక్షి) జనవరి 31 :
కొమురవెల్లి మండల కళాకారుడు పిన్నింటి దాసు నాయకత్వంలో డ్రగ్స్ - గంజాయి,రోడ్డు ప్రమాదాలు,పరిసరాల పరిశుభ్రత, రోడ్డు భద్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించినందుకు జిల్లా సీపీ రేష్మి పెరిమళ్,జిల్లా పోలీస్ అధికారులు కళాకారులందరికి సన్మానం చేసి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పిన్నింటి దాసు మాట్లాడు తూ మా కళాబృందం కష్టాన్ని గుర్తించి సన్మానం చేసిన అధికా రులకు, పోలీసు శాఖ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమ కళాకారులు మరో వెయ్యి మందికి నియామకాలు చేసి వారికి బతుకు తెరువు చూపించాలని కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన అనేక బహిరంగ సభలలో రాస్తారోకో, మిలీనియం మార్చ్, సకల జనులు సమ్మె , పల్లె పల్లె లో కాలుకు గజ్జె కట్టి పాటలు పాడుతూ పిన్నింటి దాసు కన్నీటి పర్యంతమయ్యారు.

## రోడ్డు భద్రత మాసం ముగింపులో పంచతంత్ర పాఠశాల విద్యార్థులు




చేర్యాల (జనంసాక్షి) జనవరి 31 : రోడ్డు భద్రత మాసం 2026 జనవరి 1వ తేదీ నుండి 31వ తేదీ)ముగింపులో చేర్యాల పట్టణంలోని పంచతంత్ర పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు భద్రత నియమాలను సూచిస్తూ పాత బస్టాండ్ కూడలిలో ప్లే కార్డ్స్ పట్టుకొని నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ రమేష్ హాజరై మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు రోడ్డు భద్రత విషయాలలో నియమాలను కచ్చితంగా పాటించేటట్టు చూడాలని ముఖ్యంగా హెల్మెట్ లేకుండా పేరెంట్స్ ని బయటకు వెళ్ళనియ్యవద్దని, సీట్ బెల్ట్ తప్పక పెట్టుకోవాలని, భద్రత విషయాలు సూచించారు. భద్రతా విషయాలపై అవగాహన కల్పించినందుకు పాఠశాల యజమాన్యం,విద్యార్థులు సిఐకి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా సీఎం క్రీడా ముగింపు ఉత్సవాలు



చేర్యాల (జనంసాక్షి) జనవరి 31: చేర్యాల పట్టణంలోనీ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో రెండు రోజులుగా జరగుతున్న సీఎం గ్రామీణ క్రీడలను చైర్మన్ ఎంపీడీవో ప్రణయ్ కుమార్, కన్వీనర్ ఎంఈఓ బైర నరేందర్, తహసీల్దార్ దిలీప్ నాయక్, ఎంపీఓ సుధీర్, ఎస్ఐ వేముల నవీన్ ప్రైజుల దాతలు చేర్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. శ్రీనివాస్, మెంబర్ రామేశ్వర్ రెడ్డిలు ముగింపు కార్యక్రమంలో పాల్గొని వివిధ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందించి సంబరాలను ముగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మండల స్థాయిలో అన్ని గ్రామాల నుండి గ్రామ కార్యదర్శుల సహకారం తో ఓపెన్ టు ఆల్ నిర్వహించడంలో విజయం సాధించాం అని,మండలం లోని అందరూ పిడి లు, పీఈటీలు, టీచర్లు గ్రమకార్యదర్శుల సహకారంతో ఈ క్రీడా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ క్రీడల్లో ప్రతిభ చూపిన వారిని నియోజకవర్గ స్థాయికి పంపు తామని రామేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రి, జ్యోతి, కవిత, రజిత, భాస్కర్, సురేష్, కిషన్, సంతోష్, రమేష్, అరుణ, స్వాతి, ఎంఆర్ మూర్తి, శ్రీధర్, ఫరీద్, కార్యదర్శులు వీరబాబు, సంతోష్, సందీప్, రాజు, లోకేష్, మల్లికార్జున్, రంజిత్, మధు,నరేష్, రాకేశ్ లయన్స్ తిరుపతి రెడ్డి, కొక్కుల సురేందర్, రమేష్ పాల్గొన్నారు.